క్లుప్తంగా

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు నిధుల విడుదల

భీమ్‌గల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు నిధులు విడుదల చేసినట్లు గురువారం మండల విద్యాశాఖ అధికారి స్వామి తెలిపారు. మార్చి, 2023కు సంబంధించిన రూ.4,48,575 విడుదలయ్యాయని, ఈ నిధులు ఖాతాల్లో జమచేసినట్లు చెప్పారు. ఏప్రిల్, 2023కు సంబంధించిన నిధులు కూడా త్వరలో ప్రభుత్వం జమ చేస్తుందని ఎంఈవో తెలిపారు.

ప్రమాదాలు జరిగే ప్రదేశాల పరిశీలన



ఎడపల్లి(బోధన్): అంబం గ్రామ బస్ స్టాప్ నుంచి నెహ్రూ నగర్ వరకు బోధన్ -నిజామాబాద్ ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను ఎడపల్లి ఎస్సై పాండేరావు, 63వ నంబర్ జాతీయ రహదారి డీఈ శంకర్‌లు గురువారం పరిశీలించారు. స్పీడ్ బ్రేకర్ వేయడం లేదా ఇతరత్రా ప్రమాద నివారణ చర్యలు చేపట్టడం వంటి అంశాలను చర్చించేందుకు రహదారిని పరిశీలించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

భీమ్‌గల్: మండల కేంద్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నింబాచల గుట్టపై దేవాదాయ శాఖ అధికారిణి ఎస్.సుప్రియ, ఆలయ ధర్మకర్త పార్థసారది ఆధ్వర్యంలో గురువారం హుండీ ఆదాయం లెక్కించారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి రెగ్యులర్ హుండీ ద్వారా 3 నెలల 10 రోజుకు గాను రూ.8,46,290లు, అన్నదాన హుండీ ద్వారా రూ.74,920లు వచ్చినట్లు తెలిపారు. అనంతరం దేవాలయం భూములను కౌలుకు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేశారు.

నోటు పుస్తకాల పంపిణీ



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మచ్చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన బండి గంగారాం, లక్ష్మీ దంపతులు గురువారం నోటు పుస్తకాలను వితరణ చేశారు. ఎంపీపీ పస్క నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. హెచ్ఎం మోహన్, ఉపాధ్యాయులు లక్ష్మణ్ పటేల్, కృష్ణా రెడ్డి, భోజన్న, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

హసాకొత్తూర్‌లో..

కమ్మర్‌పల్లి: హసాకొత్తూర్‌లోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గురువారం స్థానిక మీ-సేవా నిర్వాహకుడు నరేష్ నోట్ బుక్స్ వితరణ చేశారు. సర్పంచ్ ఏనుగు పద్మ, ఉపాధ్యాయులు ఇమామొద్దీన్ తదితరులున్నారు.

బోధన్‌లో..

బోధన్: పట్టణంలోని తట్టికోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్థానిక ప్రైవేట్ వైద్యుడు శైలేందర్ రూ.4 వేల విలువ చేసే 400 లాంగ్ నోట్‌బుక్స్‌ను వితరణ చేశారు. గురువారం పాఠశాలలో సోషల్ వర్కర్ సనాపటేల్ ,హెచ్ఎం లలిత కలిసి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు.

శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్‌చౌరస్తా వద్ద మంగళవారం బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 122వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు జెస్సు అనిల్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ముఖర్జీ ఆదర్శాలు, ఆలోచనలను మోదీ ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. నాయకులు విజయానంద్, మీసాల రాజేశ్వర్, పాన్ శీను, భవాని నవీన్, ఖాందేశ్ ప్రశాంత్ పాల్గొన్నారు.

బీసీలందరికీ రూ.లక్ష సాయమందించాలి

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో ఉన్న బీసీలందరికీ రూ. లక్ష ఆర్థిక సహాయం అందించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో గురువారం బీసీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీసీల సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేతి వృత్తుల వారికి ఇస్తున్న రూ.లక్ష సహాయంపై హర్షం వ్యక్తం చేశారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



ఎడపల్లిలో..



రెంజల్‌లో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

సాక్షి నెట్‌వర్క్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా వ్యాప్తంగా గురువారం సమ్మెకు దిగారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల ముందు బైఠాయించి ధర్నాలు నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నేతలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని, వీరందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. జీవో- 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షలు నష్ట పరిహారం అందించాలని, పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు జీతాలు సరిగ్గా చెల్లించకపోవడంతో కుటుంబాలు పస్తులు ఉండాల్సి వస్తోందని వాపోయారు.



ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద..



రుద్రూర్ జీపీ ఎదుట..



వర్ని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ..



నవీపేటలో ..

ప్రభుత్వ స్థలం కబ్జా..

- షెడ్డును తొలగించేందుకు వెళ్లిన అధికారులు
- గడువు కోరిన కబ్జాదారుడు.. ఒప్పుకున్న అధికారులు

రెంజల్(బోధన్): అక్రమంగా ఆర్అండ్‌బీ స్థలంలో వేసిన షెడ్డును తొలగించేందుకు పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య వెళ్లారు. బాధితుడు గడువు కోరడంతో తొలగింపు పనిని విరమించుకున్నారు. వీరన్నగుట్టలో సందీప్ అనే యువకుడు నవీపేట్, కందకుర్తి ప్రధాన రోడ్డు పక్కన రేకుల షెడ్డు వేసుకుని కుటుంబీకులతో కలిసి టీ కొట్టు ఏర్పాటు చేసుకున్నాడు. అధికారులు గ్రామానికి చేరుకుని షెడ్డును తొలగించేందుకు వెళ్లగా.. స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ కబ్జాదారుకు మద్దతు ప్రకటించారు. ఉన్నపళంగా షెడ్డును తొలగిస్తే ఎట్లా అని ప్రశ్నించారు. దీంతో గ్రామంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. సర్పంచ్ భైండ్ల రాజు ఆధ్వర్యంలో అధికారులు స్థానికులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారం రోజులు గడువు కావాలని కబ్జాదారుడు కోరడంతో స్థానిక అధికారులు విషయాన్ని జిల్లా పంచాయతీ అధికారులకు సమాచారం అందించారు. 5 రోజుల్లో షెడ్డును తొలగించాలని లిఖిత పూర్వకంగా వ్రాయించుకున్నారు. దీంతో వివాదం సద్దుమణిగింది.



కబ్జాదారుడి నుంచి అంగీకార పత్రం రాయించుకుంటున్న అధికారులు

కాళేశ్వరం నీళ్లతో సాగుభూములు సస్యశ్యామలం

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నందిపేట్(ఆర్మూర్): కాళేశ్వరం నీళ్లతో తెలంగాణ ప్రాంతంలోని సాగుభూములు సస్యశ్యామలం అవుతాయని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మంత్రి వేముల మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాభావం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతాంగాన్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం నీటిని శ్రీరాంసాగర్ ఆయకట్టుకు విడుదల చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి తెలియని కాంగ్రెస్, బీజేపీ నేతలు చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ హుస్సేన్, మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, తదితరులు పాల్గొన్నారు.



నందిపేటలో గౌడ సంఘం కల్యాణ మండపానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించండి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మాశరత్ రెడ్డి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం రాకాసీపేట్‌లోని వాటర్ వర్క్స్‌లోని ఫిల్టర్ బెడ్‌ను చైర్ పర్సన్ పరిశీలించారు. రెండు రోజుల పాటు శుభ్రమైన నీటిని సరఫరా చేయడం లేదని తమ దృష్టికి వచ్చిందని.. అలా జరగకుండా చూడాలన్నారు. వర్షం పడడంతో కొత్త నీరు వస్తోందని, దీంతో నీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుందని ఎప్పటికప్పుడు అధికారులు ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించాలన్నారు. డీఈ శివానందం, కౌన్సిలర్‌లు శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం అన్నారు.

అభివృద్ధిలో ఆర్మూర్ దూసుకుపోతోంది

- ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

నందిపేట్(ఆర్మూర్): అభివృద్ధి పథంలో ఆర్మూర్ నియోజకవర్గం దూసుకుపోతుందని ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా గురువారం నందిపేట పట్టణంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్, పదేళ్లుగా పాలిస్తున్న బీజేపీలు ప్రజలను పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ అంటేనే బడుగులు, రైతుల సంక్షేమం అని అన్నారు. నందిపేట నా బంధువుల పేట అని మీ ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నందిపేట మండల కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే వివిధ సంఘాల భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. మున్నూర్ కాపు ఎర్రం సంఘ సభ్యులు, భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కు ప్రకటించారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఎమ్మెల్యే స్వాగతం పలికారు. ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎర్రం యమున, సర్పంచ్ సంబారు వాణి, మండల పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, పాల్గొన్నారు.



నందిపేటలో సెంట్రల్ లైటింగ్ పనులకు ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

క్వారీ మూసివేత ఆదేశాలు బీజేపీ విజయమే

- బాల్కొండ నియోజకవర్గ వ్యాప్తంగా సంబురాలు జరుపుకున్న బీజేపీ నేతలు

మోర్తాడ్/బాల్కొండ/కమ్మర్‌పల్లి/భీమ్‌గల్ : ఏర్గట్ల మండలం బట్టాపూర్ వద్ద ఉన్న క్వారీని మూసివేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం బీజేపీ విజయమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. క్వారీలో చోటు చేసుకున్న అక్రమాలపై తమ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం(పిల్)ను దాఖలు చేయడం అందరికి తెలిసిన విషయమే అన్నారు. క్వారీ మూసివేత సందర్భంగా మండల కేంద్రాల్లో బీజేపీ నాయకులు గురువారం సంబురాలు నిర్వహించి విలేకరులతో మాట్లాడారు. బట్టాపూర్ క్వారీలో అక్రమాలు ఏమి జరుగలేవని ప్రగల్బాలు పలికిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి హైకోర్టు ఆదేశం చెంపపెట్టు అన్నారు. మంత్రి తన బంధువులను ముందు ఉంచి వెనుక తతంగం నడిపించి క్వారీలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. క్వారీలో అక్రమాలు జరిగిన మొత్తాన్ని లెక్కకట్టి ప్రభుత్వానికి జరిమానా చెల్లించేలా నిర్వాహకులపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.



బట్టాపూర్ క్వారీ వద్ద సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

క్వారీపై తప్పుదోవ పట్టించడం తగదు

వేల్పూర్: ఏర్గట్ల మండలం బట్టాపూర్ క్వారీకి పర్యావరణ అనుమతులు లేవని హైకోర్టు తేల్చినా అన్ని అనుమతులు ఉన్నాయని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బీజేపీ బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్నగారి మోహన్, మండల అధ్యక్షుడు ఏలేటి రమేశ్, తదితరులు మాట్లాడారు. బట్టాపూర్ క్వారీకి పర్యావరణ అనుమతి లేనందున తక్షణమే మూసేయాలని హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పినట్లు వెల్లడించారు. కోర్టు తీర్పు వెల్లడించిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు పరిగణనలోకి తీసుకొని క్వారీపై ఇప్పటికైనా నిజాలు మాట్లాడాలన్నారు.



హైకోర్టు తీర్పు ప్రతిని చూపుతున్న బీజేపీ నేతలు

మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపులు ఆపాలి



మాక్లూర్: మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపులు ఆపాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ గంగాధర్ అన్నారు. ఈ నెల 13 వరకు సమస్యలు పరిష్కరించకపోతే 14 తరువాత కార్మికులతో కలిసి సమ్మె చేస్తామని పేర్కొంటూ గురువారం ఎంఈవో కార్యాలయంలో మండల విద్యాధికారి రాజ్‌గంగారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్మికులపై స్థానిక రాజకీయ నేతల వేధింపులు ఎక్కువ అవుతున్నాయన్నారు. యూనియన్ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ ఉన్నారు.

పీఎం, సీఎంలు హామీలను విస్మరించారు

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

నవీపేట: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పీఎం, సీఎంలు విస్మరించారని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి అన్నారు. నవీపేట మండల కేంద్రంతో పాటు కమలాపూర్ గ్రామంలో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. లక్ష రుణమాఫీ, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చిన సీఎం కేసీఆర్ వాటిని అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల రుణాన్ని ఇస్తామని, రూ. 2లక్షల రుణ మాఫీని వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నవీపేట, కమలాపూర్ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాజీ మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. నాయకులు సుధాకర్‌రావ్, శ్రీనివాస్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, సాయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్‌లో కాంగ్రెస్‌లో చేరిన నేతలు

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

భీమ్‌గల్: బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటైనట్లు తెలంగాణ ప్రజలకు అర్థమైందని టీపీసీసీ అధికార ప్రతినిధి వేణు గోపాల్ యాదవ్ అన్నారు. భీమ్‌గల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేణు గోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ యూనివర్సిటీకి వీసీ రిజిస్ట్రార్ లేకపోవడం విద్యార్థుల దౌర్భాగ్యమని విమర్శించారు. డీసీసీ డెలిగేట్ కుంట రమేష్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రుద్రూర్: కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ అంబర్ సింగ్ పిలుపునిచ్చారు. రుద్రూర్ మండల కేంద్రంలో గురువారం ఆయన పర్యటించారు. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించిన ఎన్రోలర్స్‌ను ప్రోత్సహించేందుకు 9 మందికి రూ.45 వేల నగదు అందజేశారు. చందూర్ వైస్ ఎంపీపీ దశ గౌడ్, చందూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిధులు

- బీజేపీ నేత వడ్డీ మోహన్ రెడ్డి

బోధన్: తెలంగాణ ప్రాంత అభివృద్ధికి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూ.కోట్ల నిధులు ఇస్తోందని బీజేపీ నియోజకవర్గ నాయకుడు వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. మేరా బూత్ సబ్‌సే మజ్బూత్, సంపర్క్ సమర్థన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బోధన్ మండలంలోని లంగ్డాపూర్, బర్దిపూర్, పెంటకలాన్ గ్రామాల్లో పార్టీ నాయకులు పర్యటించారు. గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తొమ్మిదేళ్ల పాలన కాలంలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించామని నాయకులు తెలిపారు. నేతలు నర్సింహారెడ్డి, పోశెట్టి, ప్రవీణ్ పాల్గొన్నారు.

మోదీ పాలన ఆదర్శప్రాయం



కరపత్రాలు అందిస్తున్న వడ్డీ మోహన్ రెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): ప్రధాని మోదీ పాలన ఆదర్శప్రాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు అడ్లూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌కాలనీలో సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మోదీ పాలన, సంక్షేమ పథకాలపై రూపొందించిన పుస్తకాలను అందించారు. 2024లో సైతం బీజేపీ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



సాక్షి నెట్‌వర్క్ : మాజీ ఉప ప్రధాని, దళిత నేత బాబూ జగ్జీవన్‌రాం వర్ధంతిని జిల్లాలో పలుచోట్ల గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు.

సమాచారం ..

- **రైతుబంధు దరఖాస్తుకు నేడే ఆఖరి తేదీ**

వర్ని: రైతుబంధుకు ఈనెల 7లోపు రైతులు దరఖాస్తు చేసుకోవాలని వర్ని మండల వ్యవసాయ అధికారి నగేష్ రెడ్డి సూచించారు. వర్ని, చందూర్, రుద్రూర్, మోస్రా మండలాలకు చెందిన రైతులు సంబంధిత ఏఈవోలకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. జూన్ 18 వరకు కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు అర్హులని తెలిపారు.

- **ఎండీఎం నిధుల విడుదల**

నిజామాబాద్‌అర్బన్: మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులను గురువారం విడుదల చేసినట్లు డీఈవో దుర్గాప్రసాద్ తెలిపారు.

- **సర్టిఫికెట్లు తీసుకెళ్లండి**

నిజామాబాద్‌అర్బన్: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని డీఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని, అన్ని పాఠశాలలు ఆదేశాలు పాటించాలని డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	ఇన్‌సిడియోస్-(తెలుగు) - 10.45, 04.20, 9.45, 7.11 పీఎం (తెలుగు)- 3.15 ఎస్‌పీవై (తెలుగు)-6.50
స్క్రీన్-2 -	సామజవరగమన - 10.00, 4.00, 7.00, 10.00,రుద్రంగి-1.00
స్క్రీన్-3 -	రంగబలి - 10.40, 1.35, 07.25 10.20, ఓ సాతియా- 4.30
స్క్రీన్-4 -	ఎస్‌పీవై (తెలుగు)- 11.00, భాగ్ సాలే-1.55, 10.10 లీలీ(తెలుగు) సర్కిల్(తెలుగు)-7.20

సంక్షిప్తం

కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు

ఆర్మూర్‌టౌన్: జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేసినట్లు ఏరియా వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ జియాఉద్దీన్ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జూనోసిస్‌డే సందర్భంగా జంతువుల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెటర్నరీ అసిస్టెంట్ రోజా శ్రీ, మల్లేష్ పాల్గొన్నారు.

అందరి సహకారంతో లాభాల్లో మహిళా సంఘం

మోర్తాడ్: దొన్కల్‌లోని అంబేడ్కర్ గ్రామ మహిళా సంఘం రూ.66,615 లాభాలను సాధించిందని, అందరి సహకారంతోనే ఇది సాధ్యమైందని సీసీ తడకల శ్రీనివాస్ చెప్పారు. గురువారం స్థానిక రైతువేదికలో గ్రామ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంను ఎంపిక చేశారు. అధ్యక్షురాలిగా జిన్న సరళ, కార్యదర్శిగా జిన్న సావిత్రి, ఉపాధ్యక్షురాలిగా లలిత, తదితరులను ఎంపిక చేశారు. ఏపీఎం ప్రమీల, సీఏ స్వరూప పాల్గొన్నారు.

తొమ్మిదో రోజుకు చేరిన రైతుల దీక్షలు

రెంజల్(బోధన్): రెంజల్ నుంచి ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి వరకు గల బందల్ల రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని రెంజల్ గ్రామ రైతులు గాంధీ విగ్రహం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 9వ రోజుకు చేరుకున్నాయి. బుజ్జి(హన్మాండ్లు), శ్రీనివాస్‌యాదవ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

న్యాక్ ఉద్యోగ భద్రత కల్పిస్తుంది

భీమ్‌గల్: న్యాక్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్న యువతీ యువకులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని న్యాక్ డైరెక్టర్ సత్యపాల్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న న్యాక్ శిక్షణ శిబిరాన్ని ఆయన గురువారం తనిఖీ చేశారు. టైలరింగ్, ఎలక్ట్రిక్ విభాగాల్లో శిక్షణ తీసుకుంటున్న వారిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. న్యాక్ ఇంచార్జ్ దిలీప్, శిక్షకులు రుచిత, ఓంకార్ పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ యజమానులతో సమావేశం

బోధన్: మండల విద్యా వనరుల కేంద్రంలో బోధన్, సాలూర మండలాల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులతో గురువారం ఎంఈవో నాగ్‌నాథ్ సమావేశమయ్యారు. ఎంఈవో నాగ్‌నాథ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కమిటీ తీర్మానం ప్రకారం ఫీజులు పెంచాలని సూచించారు. నిబంధనల మేరకు జీఎస్‌టీ బిల్లుతో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ విక్రయాలు జరపాలని ఆదేశించారు. మండల విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ నాగయ్య పాల్గొన్నారు.

మన ఊరు-మనబడి హెచ్ఎంలతో..

బోధన్: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం మన ఊరు-మన బడి కార్యక్రమం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ నాగయ్య మాట్లాడారు. 12 అంశాలతో సమగ్ర వివరాలను మన ఊరు-మన బడి యాప్‌లో ఎలా నమోదు చేయాలో వివరించారు.

మొక్కల పంపిణీ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి గ్రామంలో గురువారం గ్రామస్తులకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ నీరడి రాజేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున అందజేశారు.